నమస్తే తెలంగాణ
యాదాద్రి భువనగిరి
I | హైదరాబాద్, మంగళవారం 21 జనవరి 2025 | YADADRI BHUVANAGIRI

రైతుల ఆగ్రహంతో కాంగ్రెస్ కనుమరుగవడం ఖాయం

● తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

సూర్యాపేట, జనవరి 20 (నమస్తే తెలంగాణ) : గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చల్లని చూపుతో రైతులు సంతోషంగా ఉండగా, మాయ దారి కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారా యని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులతో పెట్టుకున్న ఏ పార్టీ ప్రభుత్వం కూడా మనుగడలేకుండా పోయిందని, అలాగే రైతుల ఆగ్ర హంతో ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం మాడి మసైపోవడం ఖాయమని అన్నారు. కేటీఆర్‌ను చూస్తేనే రేవంత్‌కు వణుకు పుడుతుందని, అందుకే ధర్నాలను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో పోలీసులతో ప్రతిపక్షాలను ఏనాడూ వేధింపులకు గురిచేయలే దని, కానీ నేడు పోలీసులను అడ్డుపెట్టుకొని రేవంత్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని దుయ్యబట్టారు.

రైతు ధర్నాపై సర్కారు కక్ష

- మంత్రి ఒత్తిళ్లతోనే పోలీసుల వెనుకంజ?
- ఇదే క్లాక్‌టవర్ సెంటర్‌లో ఏండ్ల తరబడి నిరసనలు
- కేటీఆర్ రైతుదీక్షతో తెరపైకి కొత్త సాకులు
- క్లాక్‌టవర్ చాలా ఇరుకైందని.. చిన్న రోడ్లంటూ సాకులు
- ట్రాఫిక్ డైవర్షన్‌కు ప్రత్నామ్నాయ రోడ్లు లేవట!
- పోలీస్ శాఖ తీరుపై హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ పార్టీ
- ఈ నెల 27కు విచారణ వాయిదా
- తదుపరి విచారణ వరకు మహాధర్నా వాయిదా

పోలీసుల అనుమతి నిరాకరణ

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకూ రూ.2 లక్షల రుణమాఫీని, ప్రతి ఎకరాకూ రూ.7,500 రైతుభరోసాను వర్తింప చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగట్టేందుకు నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ మంగళ వారం తలపెట్టిన కేటీఆర్ రైతు మహాధర్నాపై ప్రభుత్వం కక్ష కట్టింది. క్లాక్‌టవర్ సెంటర్ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా కొత్త సాకులను తెరపైకి తెస్తూ కేటీఆర్ మహాధర్నాకు పోలీసు శాఖ అనుమతి నిరాకరించింది. దాంతో బీఆర్ఎస్ నేతలు భగ్గుమంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒత్తిళ్లతోనే పోలీసులు పర్మిషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు. దశాబ్దాల తరబడి ఇదే క్లాక్‌టవర్ సెంటర్... వేలాది నిరసనలు, ఆందోళనలు, ఆమరణ దీక్షలు, రోజుల తరబడి నిరహార దీక్షలకు వేదికగా ఉంటూ వస్తున్నదని గుర్తు చేస్తున్నారు. గతం కంటే క్లాక్‌టవర్ సెంటర్ బీఆర్ఎస్ హయాంలోనే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన కోట్లాది రూపాయల నిధులతో చాలా విశాలంగా, సుందరంగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. అలాంటి క్లాక్‌టవర్ సెంటర్ ప్రస్తుతం చాలా ఇరుగా ఉందని, రోడ్లు చిన్నగా ఉన్నాయని, ట్రాఫిక్ డైవర్షన్‌కు అవకాశం లేదని కారణాలు చూపుతూ ధర్నాకు అనుమతివ్వలేమని పోలీసులు చెప్పడం ఏంటని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కేవలం కేటీఆర్ వస్తున్నారని, రైతుల పక్షాన పోరాటానికి దిగుతున్నారని సీఎంకు, మంత్రులకు భయం పట్టుకునే ఇలాంటి కుట్రలకు తెరలేపుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. సర్కార్ ఎన్ని కుట్రలు చేసినా, న్యాయస్థానాలను ఆశ్రయించి కొంత ఆలస్యమైనా నల్లగొండ వేదికగా రైతు మహాధర్నా జరిపి తీరుతామని స్పష్టం చేశారు.

– నల్లగొండ ప్రతినిధి, జనవరి 20 (నమస్తే తెలంగాణ)

రైతు మహాధర్నా సందర్భంగా నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు

నల్లగొండ క్లాక్‌టవర్ వేదికగా మంగళ వారం బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు మహాధర్నాకు ప్రభుత్వం మోకాలడ్డింది. వాస్తవంగా ఈ నెల 12వ తేదీనే మహాధర్నా నిర్వహించాలని భావించి పోలీసు శాఖకు అనుమతి కోరింది. సంక్రాంతి పండగ నేపథ్యంలో రద్దీ, ప్రయాణాలు తదితర కారణాలతో పండుగ తర్వాత పెట్టుకోవాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది. ఆ విజ్ఞప్తితో పాటు పండుగ పూట ప్రజలకు కూడా అసౌకర్యం కలుగకూడదని ఆలోచించి బీఆర్ఎస్ పార్టీ ధర్నాను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు జిల్లా మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ జిల్లా నేతలు రైతు మహాధర్నా ఏర్పాట్లపై దృష్టి సారించారు. బీఆర్ఎస్ నల్లగొండ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్ ఈ నెల 17న సాయంత్రం రైతు మహాధర్నాకు అనుమతి కోరుతూ నల్లగొండ డీఎస్పీకి దరఖాస్తు చేశారు. క్లాక్‌టవర్ వేదికగా రైతు ధర్నా నిర్వహిస్తామని, దీనికి కేటీఆర్ హాజరవుతారని అందులో పేర్కొన్నారు. మర్నాడు పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నేతృత్వంలోని పార్టీ ప్రతినిధి బృందం జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్‌ను కలిసి ధర్నా గురించి వివరించి అనుమతి ఇవ్వాలని కోరింది.అయినా సరే సోమవారం ఉదయం11గంటల తర్వాత ఉన్నట్టుండి కేటీఆర్ పాల్గొననున్న రైతు మహాధర్నాకు అనుమతి నిరాకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అప్పటికే జిల్లా నేతలంతా మహాధర్నా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లావ్యాప్తంగా రైతులు తరలివచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించారు. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నేతృత్వంలో మహాధర్నా ఫ్లెక్సీలు, కౌటట్లు, ఇతర ఏర్పాట్లన్నీ దాదాపు పూర్తయ్యాయి. ఈ దశలో పోలీసులు పలు కారణాలు చూపుతూ మహాధర్నాకు అనుమతి ఇవ్వలేమని తెలిపారు. సోమవారం తన పర్యటనలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండకు వచ్చిన అనంతరం ఇలా చెప్పారు. నల్లగొండలోని రైతుధర్నా ఫ్లెక్సీలు, హోర్డింగులు, కటౌట్లను చూసి మంత్రి కోమటిరెడ్డి జీర్ణించుకోలేక పోయినట్లు తెలిసింది. ఆయనే పోలీసులపై ఒత్తిడి తెచ్చి అనుమతి ఇవ్వకుండా చేశారని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆరోపించారు.

క్లాక్‌టవర్ సెంటర్ చాలా ఇరుకట!

నల్లగొండ క్లాక్‌టవర్ చాలా ఇరుకైందని, రోడ్లు చిన్నగా ఉన్నాయని, కేటీఆర్ రైతు మహాధర్నాకు పెద్ద సంఖ్యలో జనం తరలివస్తారని, దీనివల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందంటూ కారణాలను చూపి పోలీసు శాఖ అనుమతి నిరాకరించింది. రద్దీ జంక్షన్ అని, క్లాక్‌టవర్ సెంటర్‌కు వచ్చే ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయడానికి అల్టర్నేట్ రోడ్లు లేవని మరో కారణం చూపారు. ఇలా పలు సాకులతో పోలీసులు అనుమతిని నిరాకరించడంపై బీఆర్ఎస్ నేతలు, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్లాక్‌టవర్ సెంటర్ వేదికగానే వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నిరసన, ఆందోళనలు నిర్వహించడం దశాబ్దాల నుంచి ఆనవాయితీగా వస్తున్నది. గతంలో ఇప్పటి కంటే చాలా తక్కువ విస్తీర్ణంలో ఉన్న క్లాక్‌టవర్ సెంటర్‌లో అనేక ధర్నాలు, నిరసనలు, నిరాహార దీక్షలకు పోలీసులు అనుమతులు ఇచ్చేవారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నిత్యం టెంట్లలోనే క్లాక్‌టవర్ సెంటర్ తెల్లవారేది. నెలల తరబడి ఆందోళనలు జరిగేవి. ఎంత పెద్ద లీడర్ వచ్చినా ప్రసంగాలు సాగేవి. ప్రతిపక్షంలో ఉండగా ప్రస్తుత డిప్యూటీ సీఎం చేసిన పాదయాత్ర సభ కూడా ఇదే క్లాక్‌టవర్ సెంటర్‌లో జరిగింది. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా చేసిన నిరుద్యోగ సదస్సుకు ఇదే క్లాక్‌టవర్ సెంటర్ వేదికగా మారగా ప్రస్తుత మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వంటి కాంగ్రెస్ నేతలంతా పాల్గొన్నా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇలాంటి క్లాక్‌టవర్ సెంటర్ ప్రస్తుతం ఇరుగ్గా మారిందని చెప్పుండడం విస్మయం కలిగిస్తున్నదని బీఆర్ఎస్ నేతలు మండి పడుతున్నారు. గతేడాది నవంబర్ 29న బీఆర్ఎస్ దీక్షా దివస్ సైతం ఇక్కడే వేలాది మందితో నిర్వహించారు. ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా కార్యక్రమం సాగిందని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం కేటీఆర్ రైతు మహాధర్నాకు మాత్రమే అనేక అభ్యంతరాలను తెరపైకి తేవడం ప్రభుత్వ కక్ష సాధింపు చర్యనేనని అంటున్నారు.

హైకోర్టు ఆదేశాల మేరకు...

పోలీసులు అనుమతి నిరాకరణ వెంటనే బీఆర్ఎస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్ పేరుతో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం సాయంత్రం విచారించిన హైకోర్టు దీనిపై విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఆ రోజు రైతు మహాధర్నాకు అనుమతి వస్తుందని, త్వరలోనే ధర్నా నిర్వహించి తీరుతామని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రకటించారు.

హామీలు అమలు చేసే వరకూ ప్రభుత్వాన్ని వెంటాడుతాం..

● మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

యాదగిరిగుట్ట, జనవరి20 : రైతులను నిట్టనిలువున ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్ని కేసులు పెట్టినా, కుట్రలు పన్నినా వెంటాడి వేటాడుతామని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. నల్లగొండ పట్టణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో చేపట్టిన రైతు మహాధర్నాకు ప్రభుత్వం అనుమతినివ్వకపోవడం ఆయన మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అనుమతినివ్వలేదంటేనే ప్రభుత్వ డొల్లతనం బయటపడుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకున్నా న్యాయస్థానం అనుమతితో రైతు దీక్షను చేసి తీరుతామని పేర్కొన్నారు. అన్నదాతలకు భరోసాగా పోరాటం చేస్తామని తెలిపారు.

రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- హామీలు అమలు చేయరు... నిరసనలను అడ్డుకుంటరు
- ప్రజల ఓపిక నశిస్తే ఆగ్రహం చవిచూడాల్సి వస్తుంది
- కోర్టు ఉత్తర్వులతో సభ నిర్వహిస్తాం.. ప్రభుత్వాన్ని ఎండగడుతాం
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, జనవరి 20 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం, ఇదేంటని నిరసన వ్యక్తం చేసే వాళ్లను అడ్డుకోవడం సిగ్గుచేటని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగిస్తున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రేవంత్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ విషయంలో ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, కృష్ణ, గోదావరిలో నీళ్లు ఉన్నా రైతులకు సాగు నీరు ఇవ్వలేని దుస్థితిలో ఉందని మండిపడ్డారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నా ప్రభుత్వ అడ్డుకుంటుందని, ప్రజల ఓపిక నశిస్తే వారి ఆగ్రహం చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రధానంగా కేటీఆర్ ఏ కార్యక్రమం చేపట్టినా ప్రభుత్వానికి, రేవంత్‌రెడ్డికి ఎందుకు వణుకు పుడుతుందో అందరికీ అర్థం అవుతుందన్నారు. కేటీఆర్ ఎక్కడికి వెళ్లినా శాంతియుతంగానే ప్రజలు కూడా కనీవిని ఎరుగని రీతిన వచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని గుర్తు చేశారు. రైతులను మోసం చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా రైతు దీక్షలు చేస్తున్నదని, ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పని చేయడం పార్టీల హక్కు అని చెప్పారు. నల్లగొండలో సభ అంటే పోలీసులు నిరాకరించారని, కోర్టు ఉత్తర్వుల ప్రకారం కాస్త ఆలస్యమైనా నల్లగొండలో సభ నిర్వహిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి తీరుతామని తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, పక్కన మాజీ ఎన్‌డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

శాంతియుతంగా ధర్నా చేస్తామంటే భయమెందుకు?

- రైతులను అన్ని విధాలుగా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- హామీలు అమలు చేసేదాక బీఆర్ఎస్ పోరాటం
- ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, జనవరి 20 : నల్లగొండలో శాంతియుతంగా రైతు మహా ధర్నా చేపడతామంటే ప్రభుత్వానికి భయమెందుకని, ఇచ్చిన హామీలు అమలు చేయలేక కుట్రలతో ధర్నాను అడ్డుకుంటున్నదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరి గుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేయడంతో రైతులు దళారులకు వరి ధాన్యాన్ని విక్రయించి తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. సన్నాధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పి, ఒక్క రూపాయి రైతులకు అందించలేదన్నారు. ఇప్పటికీ 60 శాతం కంటే ఎక్కువ మంది రైతులకు రుణమాఫీ జరుగలేదని తెలిపారు. ఎరువులు సకాలంలో లభించక పాతరోజులు దర్శనమిస్తున్నాయన్నారు. సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని చెప్పడం సరైంది కాదన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో రైతులు మళ్లీ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడే స్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా రైతులు, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తామని హెచ్చరించారు. నల్లగొండలో రైతు మహాధర్నాకు ప్రభుత్వం అనుమతిని నిరాకరించినా, న్యాయస్థాన అనుమతితో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై కక్ష కట్టిందని, అరెస్టులు చేసేందుకు యోచిస్తున్నదని మండిపడ్డారు. కేసులు, జైళ్లు బీఆర్ఎస్ పార్టీ కొత్తేమీ కాదని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ వివిధ మండలాల అధ్యక్షులు లకర్రె వెంకటయ్య, గంగుల శ్రీనివాస్ యాదవ్, పిన్నపనేని నరేందర్‌రెడ్డి, ఎండీ ఖలీల్, సట్టు తిరుమలేశ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ బీఆర్ఎస్ సమన్వయ కర్త మిట్ట వెంకటయ్య, మాజీ సర్పంచ్ కసావు శ్రీనివాస్‌గౌడ్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, యువజన విభాగం పట్టణాధ్యక్షుడు ముఖ్యర్ల సతీశ్‌యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు గుణగంటి బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్మన్ బండ, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

రైతుల పక్షాన ధర్నా చేసే హక్కు లేదా?

- కేటీఆర్ అంటే రేవంత్ రెడ్డికి భయం ఎందుకు?
- జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, జనవరి 20 : మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంటే సీఎం రేవంత్ రెడ్డికి భయం ఎందుకని, రైతుల పక్షాన పోరాడేందుకు నల్లగొండ జిల్లా కేంద్రంలో అనుమతి ఇవ్వకపోవడం సరైంది కాదని నల్లగొండ జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లిలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అబద్ధాలు, అసత్య ప్రచారాలతో ప్రజలను, రైతులను మోసం చేస్తున్నదని మండిపడ్డారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ఎలాంటి పోరాటాలూ చేస్తున్నా ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేస్తున్నదని అన్నారు. ఏదేమైనా నల్లగొండ జిల్లా కేంద్రంలో కేటీఆర్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ధర్నా చేస్తామని, ప్రభుత్వ తీరును ఎండగడతామని స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పోరాడే హక్కు తమకు లేదా అని ప్రశ్నించారు.

ప్రాణాలు పోతున్నా పాలకులకు పట్టదా..?

- ప్రభుత్వ ఐటీఐ దగ్గర వెంటనే అండర్ పాస్ నిర్మించాలి
- కలెక్టరేట్ ఎదుట అఖిలపక్షం ధర్నా

భువనగిరి కలెక్టరేట్, జనవరి 20 : భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ దగ్గర నేషనల్ హైవేపై అండర్ పాస్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని, ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడుతారని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలతోపాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకుపైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి భువనగిరి, ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే ఇక్కడ 20 మందికి పైగా చనిపోయారని, 80 మందికిపైగా గాయపడి దివ్యాంగులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం జరిగిన నాడే అండర్ పాస్ నిర్మాణం చేపడితే ప్రజల విలువైన ప్రాణాలు దక్కేవన్నారు. ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు, జిల్లా కలెక్టర్, స్థానిక పార్లమెంట్ సభ్యుడు, శాసన సభ్యుడు స్పందించి అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అండర్ పాస్ నిర్మాణం కోసం బాధ్యత తీసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గాయపడిన వారికి నష్టపరిహారంతో పాటు ప్రతి నెలా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొలుపుల అమరేందర్, బీఎస్పీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య, కో కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, సిల్వేరు మధు, కళ్లెం సుదర్శన్‌రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, సీపీఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ అబ్బగాని వెంకటేశం, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేశ్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం కార్మికులు, నాయకులు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాములుగౌడ్
- కలెక్టరేట్‌ను ముట్టడించిన గీత కార్మికులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 20 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములుగౌడ్ విమర్శించారు. గీతకార్మికులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాకు నిధులు కేటాయించి, ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మికులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగిర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జయరాములు గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికకుటుంబాలకు అందాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియాను వెంటనే అందించాలన్నారు.గీత వృత్తిదారుల ఆర్థిక పురోభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం నందనంలో ఏర్పాటుచేసిన తాటి, ఈత ఉత్పత్తుల శిక్షణ, నీరా కేంద్రంలోని భవన సముదాయాలు, యంత్రాలను వెంటనే అందుబాటులోకి తేవాలన్నారు. ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ మోకులను అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం గీత కార్మికులకు నెలకు రూ.4వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గీత కార్మిక కుటుంబానికి రూ.2లక్షల సబ్సిడీ రుణం, ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించి తాటి, ఈత వనాల పెంపకానికి సహకరించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలనా అధికారి జగన్‌మోహన్ ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేశ్, గాజుల ఆంజనేయులు, నమిలే మహేందర్, అంతటి అశోక్, జిల్లా నాయకులు మారగోని శ్రీరాము మూర్తి, కొక్కొండ లింగ య్య, పండాల మైసయ్య, రంగ కొండల్, కొండ అశోక్, బావండ్లపల్లి బాలరాజు, పులి భిక్షం, ఎర్ర రవీందర్, సీసా కృష్ణ, ఎరుకల భిక్షపతి, చెరుకు బాలరాజు, మారగోని అశోక్, నిడిగొండ బాలరాజు, కుర్మిండ్ల ఈశ్వర్, మిట్ట శంకరయ్య, పబ్బతి మల్లయ్య, బత్తిని సత్యనారాయణ, బీసు సత్తయ్య, పంజాల నరసయ్య, చెరుకు మల్లేశ్, పరకాల అంజ య్య, పూజారి కుమారస్వామి, పంజాల సైదులు, సూదగాని సత్య రాజయ్య, చంద్రయ్యగౌడ్ పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాల విడుదల చేయాలని రాజాపేటలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న రైతులు

సాగు జలాలు అందించే వరకూ పోరాటం

రాజాపేట, జనవరి 20 : సాగు జలాలు అందించే వరకూ పోరాటం చేస్తామని జల సాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ తెలిపారు. కాళేశ్వరం 15 ప్యాకేజీ ద్వారా గొలుసు కట్టు చెరువులు నింపి సాగు జలాలు అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని చెరువులు నీళ్లు లేక వట్టిపోయి భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, నాట్ల దశలోనే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం సాగు జలాలు అందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు.

ప్రజా స్వామ